ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 07.10.2023 సమయం 1230 గంటలు

ముఖ్యాంశాలు

**1.హరిత విప్లవం వచ్చిన తర్వాత అయిదు దశాబ్దాలకు ఈనాడు భారత వ్యవసాయం సాధించిన ప్రగతికి డాక్టర్ స్వామినాథన్ కృషి పునాది అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.**

**2. భారత రిజర్వ్ బ్యాంక్ వాణిజ్య బ్యాంక్ లకు ఇచ్చే వడ్డీ రేట్ అయిన రేపో రేట్ లో ఎటువంటి మార్పు చేయలేదు.**

**3. సిక్కింలో ఆకస్మిక వరదల వల్ల మరణించిన వారి సంఖ్య 27 కి చేరింది. ఇంకా 144 మంది ఆచూకీ తెలియరాలేదు.**

**4. చైనా లోని Hangzhouలో జరుగుతున్న 19 వ ఆసియా క్రీడల్లో మన దేశం అత్యధిక సంఖ్యలో 100 పతకాలు గెలుచుకుని చరిత్రని నిత్యనూతనంగా లిఖిస్తూనే ఉంది.**

**PM-SWAMINATHAN:** హరిత విప్లవం వచ్చిన తర్వాత అయిదు దశాబ్దాలకు ఈనాడు భారత వ్యవసాయం సాధించిన ప్రగతికి పునాది డాక్టర్ స్వామినాథన్ కృషిలోనే ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త అయిన ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ చేసిన కృషిని ప్రధానమంత్రి

నరేంద్ర మోడీ ఈరోజు గుర్తు చేసుకున్నారు వ్యవసాయ రంగంలో ఆయన చేసిన కృషి కారణంగా ఆహారం కొరత ఉన్న దేశం నుంచి స్వావలంబన స్వయం సమృద్ధి సాధించిన దేశంగా భారత్ ఆవిర్భవించిందని ఆయన చెప్పారు నరేంద్ర మోడీ డాట్ ఇన్ బ్లాక్ లో రాసిన ఒక వ్యాసంలో ప్రధానమంత్రి మన దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ తగ్గా ఒక మహానీయుడైన వ్యక్తిని మనం కోల్పోయామని పేర్కొన్నారు 1960 దశకాల్లో కరువు కాటకాల్లో భారత్ తల్లడిల్లుతున్న సమయంలో తీసుకువచ్చాయని ఆయన చెప్పారు గోధుమ పెంపకం వ్యవసాయంలో ఇతర రంగాల్లో ఆయన చేసిన కృషి గోధుమల ఉత్పత్తిలో గణనీయమైన పెంపుదలకు దోహదం చేసిందని చెప్పారు ఈ ఘన విజయానికి గాను ప్రొఫెసర్ స్వామినాథన్ కు భారత హరిత విప్లవ పితామహుడిగా బిరుదు లభించింది అని ప్రధానమంత్రి అనరు. డాక్టర్ స్వామినాథన్ చేసిన కృషిని ఏనాటికి మరిచిపోమని ఈనాడు చిరుధాన్యాల గురించి శ్రీ అన్నం సూపర్ ఫుడ్స్ గా ప్రపంచమంతా మాట్లాడుతున్న విషయం గురించి ప్రొఫెసర్ స్వామినాథన్ 1990 దశకంలోనే ఎన్నో సత్యాలను తెలియజేస్తారని మోడీ చెప్పారు. తనకు ప్రొఫెసర్ స్వామినాథంతో ఉన్న పరిచయాన్ని గుర్తు చేసుకుంటూ ప్రధానమంత్రి సాయిల్ హెల్త్ కార్డ్ పథకానికి సంబంధించి ఆయన ఎన్నో విలువైన సూచనలు చేశారని 2016లో అంతర్జాతీయ వ్యవసాయ జీవవైవిధ్య సభలోను ఆ తర్వాత 2017లో ప్రొఫెసర్ స్వామినాథన్ రాసిన రెండు పాకాల పుస్తకం ఆవిష్కరించినప్పుడు ఆయనను కలుసుకున్నానని ఆయన అన్నారు స్వామినాథన్ వ్యవసాయ శాస్త్రవేత్త కృషి వైజ్ఞానిక అని పిలుస్తారని కానీ ఆయన కిసాన్ వైజ్ఞానిక రైతుల శాస్త్రవేత్త అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

--ఎన్.ఎస్.డి

RBI: ప్రస్తుతం ఉన్న 6.5 శాతం రెపో రేటులో ఎలాంటి మార్పు చేయడం లేదని, యథాతథంగా కొనసాగిస్తున్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలోని ద్రవ్య విధాన కమిటీ తెలిపింది. బుధవారం ప్రారంభమైన ద్రవ్య విధాన కమిటీ సమావేశం మూడు రోజుల పాటు కొనసాగింది. కాగా, ఆర్బీఐ రెపో రేటులో మార్పులు చేయకుండా ఉంచడం వరసగా ఇది నాలుగోసారి. వాణిజ్య బ్యాంకులు తమ వద్ద ఉంచే దీపాజిట్లకి ఆర్బీఐ ఇచ్చే వడ్డీరేటునే రెపో రేటుగా పిలుస్తారు. బుధవారం ప్రారంభమైన ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్ బీఐ తెలిపింది. ప్రస్తుతం రిటైల్ ద్రవ్యోల్బణం 6.8 శాతంగా ఉందని, వచ్చే ఏడాదికి 5.2 శాతానికి తగ్గవచ్చని శక్తికాంత దాస్ ఆశాభావం వ్యక్తంచేశారు. నిత్యావసర వస్తువులు, ఇంధన ధరలు అకస్మాత్తుగా పెరిగితే పరిస్థితులను చక్కదిద్దేందుకు సన్నద్ధంగా ఉండాలని ఆర్బీఐ గవర్నర్ అభిప్రాయపడ్డారు. రిజర్వ్ బ్యాంక్ చేసిన విధాన ప్రకటనలకు స్పందిస్తూ భారత రిజర్వు బ్యాంక్ సమర్థత సుస్థిరంగా ఉండి..కీలకమైన లాభదాయక వృద్ధిని కొనసాగిస్తున్నట్లు ఎస్ బీఐ ఛైర్మన్ దినేష్ కారా అన్నారు. రిజర్వుబ్యాంక్ ద్రవ్య విధానాన్ని స్వాగతిస్తూ..కారా ఒక ప్రకటన చేశారు. చెల్లింపుల మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి పీఐడీఎఫ్ లో పీఎం విశ్వకర్మ పథకాన్ని కలపడం వల్ల మార్కెట్ విస్తరణ పెరుగుతుందని, ఇందువల్ల చిన్న తరహా చేతివృత్తుల వారికీ లాభం కలుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఇండియన్ బ్యాంక్ ల సంఘం అధ్యక్షుడు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈవో ఏకే గోయల్ ఆర్ బీఐ ద్రవ్య విధానాన్ని –స్వాగతించారు. బ్యాంకుల్లో నిరర్ధకంగా పడిఉండే నిధులను

ఇంటర్ బ్యాంక్ కాల్ మనీ మార్కెట్ లో ఉపయోగించడం వల్ల ద్రవ్య లోటుతో బాధపడుతున్న బ్యాంకులు ఆ నిధులను అప్పుగా తీసుకోవడం వల్ల అంతర్ బ్యాంక్ కాల్--ఎన్.ఎస్.డి

st: 52వ GST మండలి సమావేశం ప్రస్తుతం New Delhiలో జరుగుతోంది. కేంద్ర ఆర్థిక మంత్రి Nirmala Sitharaman ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తున్నారు. రాష్ట్రాలు, కేంద్ర ప్రాంతాల ఆర్థిక మంత్రులు, కేంద్ర రాష్ట్రాల ఉన్నతాధికారులు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి Pankaj Chaudhary కూడా హాజరవుతున్నారు.

--ఎన్.ఎస్.డి

Amit Shah

-కేంద్ర హోమ్ మంత్రి Amit Shah ఈవేళ Uttarakhand సందర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మధ్య ప్రాంతీయ మండలి 24 వ సమావేశానికి తెహ్రీ జిల్లా నరేంద్రనగర్ లో అధ్యక్షత వహిస్తారు. Uttar Pradesh, Madhya Pradesh, Chhattisgarh Uttarakhand రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సమావేశానికి హాజరు కావచ్చు. అనంతరం Home మంత్రి 49వ అఖిల భారత Police Science Congress సభకి Dehradunలో హాజరవుతారు.

--ఎన్.ఎస్.డి

**AGRICULTURE CONFERENCE:** New ఢిల్లీలో ఈ నెల 9వ తేదీన న్యాయబద్ధ-సుస్థిర వ్యవసాయ ఆహార విధానం అనే అంశంపై జరిగే అంతర్జాతీయ పరిశోధన మహాసభకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభోత్సవం చేస్తారు. నాలుగు

రోజుల పాటు జరిగే ఈ మహాసభ ఈ నెల 12వ తేదీ వరకు కొనసాగుతుంది. భారత వ్యవసాయ పరిశోధన మండలి, అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన జండర్ వేదిక సంప్రదింపుల గ్రూపు కలిసి ఈ మహాసభను నిర్వహిస్తాయి. ఈ సందర్భంగా నిన్న ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్ మాట్లాడుతూ..ఇటీవల జరిగిన జీ-20 సదస్సు నేపథ్యంలో ఈ మహాసభకు ప్రాధాన్యం ఉందని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, భారత జీ-20 షేర్పా అమితాబ్ కాంత్, సీజీఐఏఆర్ ఆపద్ధర్మ కార్యానిర్వాహక ఎం.డి ప్రొఫెసర్ ఆండ్రూ క్యాంప్ బెల్ తదితరులు కీలకోపన్యాసాలు చేస్తారు.

--ఎన్.ఎస్.డి

**REV. SIKKIM-FLOOD:** సిక్కిం ఆకస్మిక వరదల్లో ఇంతవరకు 27 మంది మరణించినట్లు సిక్కిం రాష్ట్ర విపత్తు నిర్వహణ సాధికార సంస్థ ధృవీకరించింది వారిలో కొంతమంది భారత సైనిక సిబ్బంది కూడా ఉన్నట్లు తెలుస్తోంది మంచు ఖండాలు కరగడంతో వచ్చిన ఆకస్మిక వరదలతో తీస్తా నది పరివాహక ప్రాంతమంతా ఆకస్మిక వరదలు వచ్చినట్లు విపత్తు నిర్వహణ సంస్థ తెలియజేస్తుంది ఇంతవరకు లేకుండా పోయారు ఈనెల నాలుగో తేదీన వచ్చిన ఆకస్మిక వరదల్లో 1173 ఇల్లు తీవ్రంగా గాయపడ్డాయి 2004 మందిని కాపాడేమని 26 మంది గాయపడ్డారని 6,875 మంది వ్యక్తులు 22 సహాయ శిబిరాల్లో తలదాచుకున్నారని విపత్తు నిర్వహణ సంస్థ తెలియజేస్తుంది తీస్తా నది ప్రాంతంలో ఆకస్మిక వరదల వల్ల 13 వంతెనలు కొట్టుకుపోయిన. ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్

తమంగ్ నిన్న ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సరిహద్దు రహదారుల సంస్థ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ రఘు శ్రీనివాసన్ సిక్కిం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విబి పాఠక్ భారతీయ టిబెటన్ సరిహద్దు భద్రతా దళం 17వ మౌంటెన్ డివిజన్ డిప్యూటీ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ సరిహద్దు భద్రత దళాల డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ మొదలైన వారితో సమావేశం నిర్వహించారు ప్రస్తుత పరిస్థితిని అంచనా వేయడంతో పాటు కోల్పోయిన మౌలిక సదుపాయాల పునర్నిర్మాణం పునర్జీవం గురించి ఉత్తర సిక్కింకి కనెక్టివిటీలో అవకాశాలు కల్పించేందుకు వ్యూహాల గురించి చర్చించారు.

--ఎన్.ఎస్.డి

**ASIAN GAMES UPDATE- 1143 HRS:** చైనా లోని Hangzhouలో జరుగుతున్న 19 వ ఆసియా క్రీడల్లో మన దేశం అత్యధిక సంఖ్యలో 100 పతకాలు గెలుచుకుని చరిత్రని నిత్యనూతనంగా లిఖిస్తూనే ఉంది.వాటిల్లో 25 బంగారు, 35 వెండి 40 కాంస్యపతకాలు ఉన్నాయి. నూరవ పతకం మహిళల కబడ్డీ ఫైనల్ లో లభించింది. పతకాల పట్టికలో మన దేశం నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ప్రధానమంత్రి భారత క్రీడాకారులు, దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ నెల పదవ తేదీన స్వదేశం తిరిగి వచ్చే భారత క్రీడాకారులను ప్రధానమంత్రి కలుసుకుంటారు. మరో పక్క పురుషుల క్రికెట్ లో **ప్రస్తుతం భారత్ Afghanistanతో ఆడుతోంది. ముందు టాస్ గెలిచి బౌలింగ్ చేయాలని నిర్ణయించింది. మహిళల క్రికెట్ జట్టు అంతకు ముందే బంగారు పతకం సాధించింది.**

**క్రీడల మంత్రి అనురాగ సింగ్ ఠాకూర్ కూడా శుభకాంక్షలు తెలియచేస్తూ, ఈ విజయాలు భవిష్య క్రీడాకారులకు స్ఫూర్తి ఇస్తాయన్నారు.**

--ఎన్.ఎస్.డి

CRICKET WORLD CUP: ఐసీసీ పురుషుల వన్డే క్రికెట్ ప్రపంచకప్ పోటీల్లో భాగంగా ఈరోజు ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో... బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్ జట్లు తలపడతాయి. మరోవైపు హైదరాబాద్‌లో నిన్న సాయంత్రం జరిగిన మ్యాచ్ లో పాకిస్తాన్ జట్టు 81 పరుగుల తేడాతో నెదర్లాండ్స్ జట్టుపై విజయం సాధించింది.

--ఎన్.ఎస్.డి